ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దీపావళి, ఛఠ్ పూజలతో సహా పండగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని తట్టుకోవడానికి దాదాపు 18 వేల ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

2. దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ విదేశాలలో ఉన్న భారతీయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

3. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగానికి చెందిన చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేస్తున్న E20 పెట్రోల్ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

4. ఈరోజు వెల్లింగ్టన్ వన్డే మ్యాచ్ లో వర్షం కారణంగా ఆట నిలిచిపోవడంతో, డక్‌వర్త్-లూయిస్ పద్ధతి ప్రకారం న్యూజిలాండ్‌పై ఇండియా 4 పరుగుల తేడాతో విజయం సాధించింది.

VAISHNAW-RAILWAYS PREPAREDNESS:

దీపావళి, ఛఠ్ పూజలతో సహా పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని తట్టుకోవడానికి దాదాపు 18 వేల ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టినట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పండుగల సమయంలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుగా గతేడాది దాదాపు 12 వేల ప్రత్యేక రైళ్లను నడిపినట్లు గుర్తుచేశారు. ఈ ఏడాది అదనంగా మరో ఆరు వేలకు పైగా ప్రత్యేక రైళ్లను

నడుపుతున్నామని, దీంతో మొత్తం రైళ్ల సంఖ్య 18 వేలకు చేరిందని ఆయన వివరించారు. న్యూఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్ సహా వివిధ రైల్వే స్టేషన్లలో గుంపు నిర్వహణను సమీక్షించేందుకు రైల్వే భవన్‌లో రైల్వే బోర్డు అధికారులు, ఆర్పీఎఫ్ సిబ్బంది, సాంకేతిక బృందంతో కూడిన వార్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు వైష్ణవ్ పేర్కొన్నారు.

BYTE-ASHWINI VAISHNAW

దుర్గాపూజ, దీపావళి, ఛఠ్ పండుగల సీజన్‌లో ప్రతి ఏటా ప్రయాణికుల రద్దీ గరిష్ఠంగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యాలను పెంచడానికి, సేవలను మెరుగుపరచడానికి ప్రయాణికులకు మరింత వెసులుబాటు కల్పించడానికి భారతీయ రైల్వే నిరంతరం చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. పెరిగిన ప్రయాణికుల రాకపోకలను నియంత్రించేందుకు అదనపు ప్రత్యేక రైళ్లతో పాటు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. భద్రత నిఘాను మరింత బలోపేతం చేసేందుకు అదనంగా 700 ఏఐ కెమెరాలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టేషన్‌కు చేరుకున్న ప్రయాణికులు సాధ్యమైనంత తక్కువ సమయంలో తమ రైళ్లను చేరుకునేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అలాగే 20 ప్రధాన రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం ప్రత్యేక హోల్డింగ్ ఏరియాలను ఏర్పాటు చేసినట్లు వైష్ణవ్ వెల్లడించారు. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో పోస్ట్ చేసిన 78 పాత వీడియోలను రైల్వే శాఖ గుర్తించిందని, అలాంటి వీడియోలను చూసి ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై రైల్వే శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తుందని ఆయన తెలిపారు.

NSD

REV PREZ PM - DIWALI EVE WISHES:

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ విదేశాలలో ఉన్న భారతీయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన సందేశంలో, దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని రాష్ట్రపతి అన్నారు. ఈ పండుగ దుఃఖాల ముగింపును సంతోషకరమైన, సమృద్ధిగా ఉండే నూతన జీవిత ప్రారంభాన్ని

సూచిస్తుందని ఆమె అన్నారు. ఈ పర్వదినాన ప్రజలు శుభప్రదమైన శ్రేయస్సు కోసం విఘ్నేశ్వరుడిని, సంపద కోసం మహాలక్ష్మి దేవిని పూజిస్తారని రాష్ట్రపతి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దీపావళి సందర్భంగా తన శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకుంటూ, దీపాల పండుగ దేశమంతటినీ కాంతివంతం చేస్తుందని చీకటిని అధిగమించే సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. ఈ పండుగ రాబోయే కాలం ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, శాంతి సమృద్ధిని తీసుకురావాలని మోదీ ఆకాంక్షించారు. **BYTE - NARENDRA MODI**

తాను దీపావళిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటానని, గత సంవత్సరాల లాగే ఈసారి కూడా దేశ రక్షణలో నిలిచిన ధైర్యసాహసాలు కలిగిన సైనికులతో కలిసి పండుగ జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తానని ప్రధానమంత్రి తెలిపారు.

NSD

PM VP DIWALI MEET:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

NSD

EVE. PETROLEUM MINISTRY- E20 CLARIFICATION:

కర్ణాటకలోని కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో విక్రయిస్తున్న ఇంధనంలో అధిక మొత్తంలో ఇథనాల్ ఉందంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలను పెట్రోలియం సహజ వాయువు మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. కర్ణాటకతో సహా దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగానికి చెందిన చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేస్తున్న E20 పెట్రోల్ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. మూడు చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా చేసే E20 పెట్రోల్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఇథనాల్ మిశ్రమ మోటార్ గ్యాసోలిన్ కోసం నిర్ణయించిన 'IS 17021' నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉందని పేర్కొంది. కర్ణాటక నుండి సేకరించిన 56 శాంపిళ్లతో సహా 27 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల

నుండి సేకరించిన మొత్తం 893 శాంపిళ్లు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది . అంతకుముందు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అనే మూడు చమురు మార్కెటింగ్ కంపెనీలు కూడా ఈ ఆరోపణలపై స్పష్టత ఇచ్చాయి.

NSD

SC - COMPULSORY RETIREMENT:

తప్పనిసరి ఉద్యగ విరమణ అనేది ఉద్యోగికి విధించే శిక్ష కాదని, అలాగే అది వారి ప్రవర్తనపై చేసే ఆరోపణ కూడా కాదని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం తన 14 మంది ఉద్యోగులలో ఐదుగురిని తప్పనిసరి సెలవులోకి పంపాలని తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ మన్మోహన్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్‌లతో కూడిన ధర్మాసనం సమర్థించింది. ఉద్యోగి మొత్తం సేవా రికార్డు, పనితీరు ప్రామాణికతని అంచనా వేసిన తర్వాత ప్రజా ప్రయోజనాల దృష్ట్యానే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటారని కోర్టు తెలిపింది. సమానమైన సేవా రికార్డు ఉన్న మరొక ఉద్యోగిని విధుల్లో కొనసాగించినంత మాత్రాన, ఒక ఉద్యోగి తమకు ఇచ్చిన తప్పనిసరి ఉత్తర్వులను సవాలు చేయలేరని కోర్టు స్పష్టం చేసింది. రిటైర్మెంట్ ఉత్తర్వులు ఒకపక్షంగా ఉన్నా, ఎటువంటి ఆధారాలు లేకుండా ఇచ్చినవైనా లేదా పక్షపాతంతో కూడుకున్నవైతే మాత్రమే న్యాయస్థానాల జోక్యం సమర్థనీయమని సుప్రీంకోర్టు వివరించింది.

NSD

IRCTC - CATERING DRIVE:

భారతీయ రైల్వే నెట్‌వర్క్ వ్యాప్తంగా అనధికారిక ఇ-కేటరింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌ల కార్యకలాపాలను గుర్తించి, వాటిని అరికట్టడానికి ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ IRCTC ప్రత్యేక అమలు చర్యలు ప్రారంభించింది. ప్రయాణికుల ఆరోగ్యం, భద్రత, వ్యక్తిగత గోప్యత, ఆర్థిక ప్రయోజనాలను కాపాడటం ఎంతో ముఖ్యమని భావించిన IRCTC, అక్రమంగా ఇ-కేటరింగ్ సేవలను నిర్వహిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటోంది. అలాగే తమ వ్యాపారం కోసం IRCTC బ్రాండ్ గుర్తింపును దుర్వినియోగం చేస్తున్న వారిపై కూడా

చర్యలు చేపడుతోంది. అనధికారిక ఇ-కేటరింగ్ వేదికలు పెరిగిపోవడం వల్ల ప్రయాణికుల ఆహార భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని IRCTC తెలియజేసింది. రైలు ప్రయాణాలలో భోజనం బుక్ చేసుకునేందుకు కేవలం అధికారిక IRCTC ఇ-కేటరింగ్ వెబ్‌సైట్, అధికారిక 'ఫుడ్ ఆన్ ట్రాక్' మొబైల్ యాప్ లేదా IRCTC అనుమతి పొందిన ఇ-కేటరింగ్ భాగస్వాములు విక్రేతల ద్వారా మాత్రమే ఆర్డర్ చేయాలని ప్రయాణికులకు IRCTC గట్టిగా సూచించింది.

NSD

DAY IMD WEATHER:

తమిళనాడు, పుదుచ్చేరి కారైకాల్ ప్రాంతాల్లో బుధవారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఈరోజు కేరళ, మాహేలలో కూడా భారీ వర్షాలు పడతాయని తెలిపింది. కోస్తాంధ్ర, లక్షద్వీప్‌లలో రేపటి వరకు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఉరుముల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

INDO- NZ CRICKET WIN:

ఈరోజు వెల్లింగ్టన్‌లోని హెన్రీ స్టేడియంలో వర్షం కారణంగా ఆట నిలిచిపోవడంతో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ (DLS) పద్ధతి ప్రకారం న్యూజిలాండ్‌పై ఇండియా నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆట నిలిచిపోయే సమయానికి భారత్ 26 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. లక్ష్యానికి 66 బంతుల్లో 22 పరుగులు అవసరమైన స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, వర్షం పడుతున్న వెల్లింగ్టన్‌లో ఘోరమైన ఆటతీరుతో 134 పరుగులకే ఆలౌట్ అయింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి వన్డేను ఐదు వికెట్ల తేడాతో గెలుచుకున్న ఇండియా, ఈ విజయంతో 2-0 తేడాతో సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

NSD

VAISHNAW-RAILWAYS PREPAREDNESS:

Union Minister for Railways Ashwini Vaishnaw has said that around 18 thousand special trains have been introduced to cater to passenger rush during the festive season including Diwali and Chhath Puja. Talking to media in New Delhi, Mr Vaishnaw said that last year around 12 thousand special trains were roped in to facilitate passengers to reach their respective destinations during these festivals. He added, this year more than six thousand extra special trains are being operated taking the total number to 18 thousand. Mr Vaishnaw said that War Room has been created at Railway Bhawan manned by Railway Board officials, RPF personnel and technical team to monitor the crowd management at different Railway Stations including New Delhi and Anand Vihar Terminal. Mr Vaishnaw stated that the festive season, which includes Durga Puja, Diwali and Chhath, witnesses the

maximum passenger rush every year. He said that Indian Railways is making continuous improvements every day to enhance passenger facilities, improve services and provide greater convenience to travellers. **BYTE-ASHWINI VAISHNAW**

The Union Minister said that additional special trains and enhanced deployment of Railway Protection Force personnel have been arranged to manage the increased passenger movement. He said, additional 700 AI cameras have also been installed to strengthen surveillance and security. He further emphasised that special attention is being given to ensure that passengers can reach their respective trains in the shortest possible time after arriving at the station. Mr Vaishnaw also informed that dedicated holding areas for passengers have been created at 20 Major Railway Stations. Mr Vaishnaw also said, 78 old videos have been identified by Railways which were posted with the intention to mislead the passengers. He appealed to the people not to be misguided by such videos. He added that Railways will take action and lodge FIR against those involved in such activities.

REV PREZ PM - DIWALI EVE WISHES:

President Droupadi Murmu has extended her greetings to the all Indians living in India and abroad on the eve of Diwali today. In a message, the President said that the festival of Diwali marks the victory of virtues over negative tendencies. She added that the festival also signifies the end of suffering and the beginning of a joyful and prosperous life. She said that on this occasion, people worship Lord Ganesh for auspicious beginnings and well-being, and Goddess Mahalakshmi for prosperity. President Murmu also wished for good health, happiness and prosperity of every citizen of the country. She also urged everyone preserves the environment, live with harmony. The President also appealed to the youth to contribute in building a Viksit Bharat. Prime Minister Narendra Modi also extended his greetings on the occassion of Diwali. Sharing a video message on social media, Mr Modi said that the festival of lights illuminates the entire country and reflects the resolve to overcome darkness. He wished that the festival and the times ahead bring happiness, peace and prosperity to everyone. The Prime Minister further said he celebrates Diwali with great enthusiasm and that, as in previous years, he would continue the tradition of celebrating the festival with the brave soldiers of the country.

BYTE - NARENDRA MODI

PM VP DIWALI MEET:
Prime Minister Narendra Modi today called on Vice President C P Radhakrishnan at the Uprashtrapati Bhawan in New Delhi. On the occasion, they exchanged Deepawali greetings.

EVE. PETROLEUM MINISTRY- E20 CLARIFICATION:
The Ministry of Petroleum and Natural Gas has rejected the claims of Karnataka Government that fuel sold at certain retail outlets in the state contains excessive ethanol. The Ministry clarified that E20 petrol supplied by public sector oil marketing companies (OMCs) across the country, including Karnataka, conforms to the prescribed quality standards. It noted that E20 petrol supplied by the three OMCs conforms to IS 17021, the Bureau of Indian Standards specification for ethanol-blended motor gasoline. The Ministry also said that 893 samples collected across 27 States and Union Territories, including 56 from Karnataka, meet the prescribed specifications. The Ministry added that all 56 samples tested in Karnataka conform to IS 17021 specifications, with ethanol content ranging from 19 to 20 per cent. Earlier, the three oil marketing companies, Indian Oil Corporation, Bharat Petroleum Corporation and Hindustan Petroleum Corporation, had clarified that the claims, as reported, were not supported by tests conducted in accordance with the prescribed statutory and technical procedures. In view of the concerns raised, the three OMCs have requested the Karnataka Government to share the complete sampling documentation, outlet-wise laboratory reports and details of the test methodology adopted for the reported findings. The Ministry of Petroleum and Natural Gas said that the OMCs maintain established quality assurance systems across their supply and distribution networks to ensure that blended fuel meets the applicable BIS specifications before reaching consumers.

SC - COMPULSORY RETIREMENT:
The Supreme Court has ruled yesterday that compulsory retirement is neither punitive nor does it amount to an allegation of misconduct against an employee. A bench of Justices Manmohan and Shree Chandrashekhar upheld the Chhattisgarh government's decision to compulsorily retire five of its 14 employees. The Court said such decisions are taken in the public interest after assessing an employee's overall service record, performance and integrity. It clarified that an employee cannot challenge compulsory

retirement simply because another employee with a similar record was allowed to continue in service. The Apex Court further clarified that judicial interference is justified only if the retirement order is arbitrary, based on no evidence or affected by bias. The bench concluded that the screening committee had followed uniform criteria, finding five employees unsuitable for continued service while the remaining nine met the required standards.

IRCTC - CATERING DRIVE:

Indian Railway Catering and Tourism Corporation (IRCTC) has launched a enforcement drive to identify and curb the operations of unauthorized e-catering websites and mobile applications operating across the Indian Railways network. Recognizing the importance of protecting passengers' health, safety, privacy and financial interests, IRCTC is taking firm action against entities unlawfully operating e-catering services. It is also taking action against the misuse of the IRCTC brand and identity to conduct unauthorized business. IRCTC said that the proliferation of unauthorized e-catering platforms poses serious risks to passenger food safety, hygiene and overall well-being. The Corporation has intensified enforcement measures and moved beyond issuing warnings to initiating stringent legal action against non-compliant entities involved in unauthorized food delivery operations and related violations. It informed that some of the unauthorized e-Catering operators are RAILRESTRO.COM, RAILRESTRO.IN and others. IRCTC has strongly advised passengers to book their meals during train journeys exclusively through the official IRCTC e-Catering website, the official Food on Track mobile application, or IRCTC-authorized e-catering aggregators and vendors. It further urged the passengers who encounter unauthorized food vendors or illegal food delivery activities to report such incidents to the Railway Protection Force by calling its helpline number 182.

DAY IMD WEATHER:

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Tamil Nadu, Puducherry and Karaikal till Wednesday. IMD also predicted heavy rainfall over Kerala and Mahe today. The Met Department said that thunderstorms accompanied by lightning and gusty winds are likely to prevail over Coastal Andhra Pradesh and Lakshadweep till tomorrow. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi's Air Quality Index was

recorded at 364 as of 1 PM. An Air Quality Index between 0 and 50 is considered good, 51 and 100 satisfactory, 101 and 200 moderate, 201 and 300 poor, and 301 and 400 very poor. An AQI between 401 and 500 is considered severe.

INDO- NZ CRICKET WIN:

In ODI men's cricket, India defeated New Zealand by four runs under the Duckworth-Lewis-Stern (DLS) method following a rain stoppage at the Hnry Stadium in Wellington today. India were 113 for seven in 26 overs, and needed 22 runs from 66 balls when play was called off. Batting first, New Zealand were bowled out for 134 following a disastrous outing in rainy Wellington. India won the first ODI of the five-match series by five wickets, and now leads the rubber 2-nil.